
## చిన్న కథ:




మోటార్ కారు బూర 'ప్రేయ్' మనిపించి గోపాయి కల్లి ఓరగా సూశాడు సెంద్రం.

నరసిమ్మారావు గోరి అద్దాల మేడ ముంగల ఆవరణంలో దగదగ మెరుస్తాండ ఆ ఎర్ర కార్లో డైవరు సెక్రం కాడ కూకుని నరసిమ్మారావుగోరి కొడుకు సెంద్రం కారు బూర 'ప్రేయ్' మనిపిస్తుంటే ఆరి యింటి గుర్రబ్బండి తోలే ఎంకన్న కొడుకు గోపాయి కారుకు రెండుబారల యివకాడ సేతులు ఎనక్కి యిరుసుకు నిలబడి కారు కల్లీ, సెంద్రంకల్లీ యింతగా సూత్తుండాడు. అది నరసిమ్మారావుగోరు సెన్నాపట్నంచి కొనుక్కు తెచ్చుకున్న కొత్త మోటార్ కారు

“ఆ బూర ఎంత కరీదవుద్ది అబ్బాయి గోరూ?” అడిగాడు గోపాయి.

“అబ్బో చాలా ఖరీదు.” అన్నాడు సెంద్రం ఆ బూరని సల్లగా రుద్దుతూ

“సాలా అంటే - ఓ పది రూపాయ లుంటదా?” అనడిగాడు గోపాయి.

“పదీ? హుం!” అన్నాడు సెంద్రం ఎటకారంగా.

“యింకా సానా కరీదుంటదన్న మాట.” అన్నాడు గోపాయి.

“పదిపదులు నూరు రూపాయలకు పైనుం టుంది.” అన్నాడు సెంద్రం.

“యింకా పైనుంటదిగా!” అంటూ అటనే నోరుదెరిసి నున్నగా మెరుస్తుండ బూరకల్లి మరింత గట్టిగా సూశాడు గోపాయి

“అవ్ లెక్కేంటి! అసలు కారు ఎట్లా వుందో చూశావా ధగధగ మెరుస్తా? యీ మొత్తం భూప్రపంచంలో యిట్టాంటి కారు యింకెవరికీ లేదవాల్సిందే తెల్సిందా? మా కారు!” అన్నాడు సెంద్రం బూరను రెండుసేతుల్తో దువ్వుతూ

“బూర నేనోపాలి వొత్తనంటయ్యా?” అన్నాడు గోపాయి

“అమ్మో, హారన్ వొత్తుతావుగా! భలే! అసలు యిందాక నీకు నేను చెప్పలేదుట్రా కారును ఎవరూ తాకకూడదనీ? నీ కసలు చాతకాదు వొత్తటం చేతగాని వాళ్లు ముట్టుకుంటే పూరికేనే చెడిపోతుంది” అన్నాడు సెంద్రం

“అంతలావు కరీదుగలది ఒక్కపాలి యిట్ట వొత్తితేనే సెడిపోద్దా?” అన్నాడు గోపాయి బిక్క మొగంతో.

“నీ చేత్తో ముట్టుకుంటే మరకపడ్తుంది అసలే మా నాన్న కారును ఎవర్ని ముట్టుకో నివ్వద్దన్నాడు - ఏం మస్తాన్ నిజంగా మా నాన్న అన్నా? చూడ యిగోపాయి హారన్ వొత్తుతాట్ట.” అన్నాడు సెంద్రం కారు డ్రైవరు మస్తాన్ అక్కడికి రాటం చూసి.

“ఏయ్ అవతలికిపో - ఏంటి వొత్తేది - మజాఖా, తమాషా?” అన్నాడు మస్తాన్ కారు దగ్గరకొచ్చి బీడీ దమ్ము ఎగబీకుతా.

గోపాయి ఎనకెనక్కి జరిగెళ్లి మెట్ల పక్క అరుగు మొత్తకాడ నిలబడ్డాడు కారుకల్లి అటనే సూత్తా.

ఏం మారాజ్ గుర్రబ్బండి యీడా అగుపించదేం అమ్మగారు ఎక్కడకన్నా ఎళ్లారా?” అన్నాడు మస్తాన్ సెంద్రంతో

“వుహుం, మా అమ్మ యింక గుర్రబ్బండి అక్కర్లేదు అమ్మేయమంటే మా నాన్న అమ్మేస్తున్నాడుగా యింక మా అమ్మ మా కొత్తకార్లోగాని యింకెక్కడికీ వెళ్ళదు” వెంకన్న గుర్రం, బండినీ ఏ వూళ్లోనో అమ్మి రావటానికి వెళ్లాడుగా” అన్నాడు సెంద్రం

“యింకా గుర్రంగిర్రం జేన్కి మారాజ్ దానా ఖరాబ్ గాని, మరి గుర్రంపోతే యీ ఎంకన్న ఏంచేస్తాడ్ మారాజ్?” అన్నాడు మస్తాన్

“వాడిపెళ్లాం వీరమ్మ గోపాయిలతో పాటు యింక మా తోటపనే చేస్తాడు. ఎంకన్నవాళ్లు మా తోటలో చాలా ఏళ్లనించి వున్నారు పాపం వెంకన్న గుర్రాన్ని అమ్మేతోంటే ఏడుస్తున్నాడు. నిజంగా మస్తాన్ మా గుర్రం ఎంత మంచిదనుకున్నా? గుర్రం కనపడకుండా వుంటే తోచటంలా.” అన్నాడు సెంద్రం.

“యీనాడు గుర్రబ్బండేంటండి మారాజ్ కొంటే యిస్మంటు కారు కొనాలిగానీ, అయ్యగారు మనకార్లో బిజిలీకి మాదిరి వెళ్తుంటే జనం చూశారా ఎట్ట యర్నపడి చూస్తారో? దర్జా జోర్సె వుండాల మారాజ్” అన్నాడు మస్తాన్.

సెంద్రం బూర 'ప్రేయ్' మనిపించాడు. బూరమోత యిసేతలికి యీపాలి ఎందుకో గోపాయివోళ్లు జిలబుట్టినట్టయింది. సెంద్రం తనని బూర వొత్తనియ్యనన్నాడు గుర్రబ్బండి గెంట తను ఎన్నిసార్లు వాయిం

చలా? తనూ సెంద్రం కలిసి గుర్రబ్బండి మీాసెక్కి గెంటవాయిస్తా ఎన్నిసార్లు ఆడుకోలా? యీాయాల కొత్త కారొచ్చేతలికి సెంద్రం కారు దిగటంలా, ముట్టుకుంటే సే మాసిపోద్దంట! అయ్య గుర్రాన్ని తోలేసి రాటానికి పోయ్యాడు గుర్రబ్బండి లేకపోతే అయ్య ఏంజేత్తాడు? అయ్య ఎటనో వుండాడు గుర్రాన్ని తోలికెల్తా ఆ గుర్రమంటే అయ్యకు పానం ఎసువంటి మన గాడిగుర్రం! అయ్యతో గుర్రబ్బండయితే తను ఎక్కాడుగాని యీా మస్తానయ్య తనని కారు సాయలకన్నా రానియ్యడు అయ్యకి కారు నడపటం ఎప్పటికీ శాతకాదు యింక కారుమీాన దుమ్మెగిమ్మేవన్నా పత్తే తుడుత్తూ కూకోవల్సిందే అయ్య - అనుకుంటూ సల్లగా తోటలో గుడిసె ఏపులకి ఎల్లాడు గోపాయి

ఎనక ఎప్పుడో ఎంకన్న అయ్య పుల్లన్న ఏటవతల ఎటునుంచో వొచ్చి నరసిమ్మారావుగోరి నాయన ఎంకట్రావుగోరు బాగా పడుసుదనంలో గుర్రాలమీాన గుర్రాలు మార్చి స్వారీకొడుండ రోజుల్లో ఆరికి బీడు గట్టి పడుండ కాళీ స్తలంలో కొచ్చి గుడిసేసుకొని కాపురంబెట్టారు కొన్నాళ్లకి బీడు గటిన కాళీస్తలం మేలురకం మామిడి తోటయి లెగిసింది పుల్లన్న వొచ్చిన యాలాయి శేషం ఏమిటో అప్పట్నుంచి వెంకట్రావుగోరు గుర్రాలస్వారీ మోజు తగ్గిచ్చుకొని ఓ గుర్రబ్బండితో మటుకు తృప్తిపడి యిల్లు పక్క బెట్టకోటం మొదలు పెట్టారు దుబారా అయ్యే సొమ్ము మళ్లీ గెట్టపడేతలికి యింక ఎంకట్రావుగోరి కుటుంబాన్నే అంటిబెట్టుకుని వుండారు పుల్లన్న కుటుంబం

ఎంకన్న అయ్య పుల్లన్నదారినే నడిశాడు తను నరసిమ్మారావుగోరి గుర్రబ్బండి తోల్తూ ఆ గుర్రం మంచీ సెడూ సూసుకొంటూంటే పెళ్లాం యీారమ్మ ఆరుగురు పిల్లల గలదయినా అంత పెద్దతోటకు బలం పెట్టి పెంచుతూ మద్దె మద్దె నరసిమ్మారావుగోరి యింటిపనుల్లో దానికి దీనికి సాయపడ్తుంటుంది తోటమీాన వచ్చే ఆదాయం నరసిమ్మారావుగోరి కుటుంబానికీ ఎంకన్న కుటుంబానికీ మద్దె సంబంధాల్ని గట్టి సేసింది

నరసిమ్మారావుగోరు కొత్తకారు కొనుక్కొచ్చి గుర్రబ్బండిని అమ్మమనేతలికి ఎంకన్నకు పెడదెబ్బ తిన్నట్టయింది ఆ గుర్రాన్ని ఎంకన్న కడుపున పెట్టుకున్నట్టు సాకడం అట్టావుంచి ఎన్నేళ్లనుంచో ఎంకన్నా ఆగుర్రం కావల్సిన మడుసులు మాట్లాడుకుండట్టు మాట్లాడుకుండారు గుర్రబ్బండి ఎప్పుడు తోల్తుండా గుర్రం కదలికను సూసి మురిసిపొయ్యే ఎంకన్న నరసిమ్మారావుగోరి అవసరానికి బండి తోల్తుండట్టు ఎప్పుడు అనకోలా

గుర్రాన్నీ బండినీ అమ్మేసి నిశిరేత్రి తిరిగొచ్చిన ఎంకన్న తనకి తెలవకుండానే ఎకాఎకిన మామూలుగా గుర్రాన్ని కట్టేసే సోటుకెళ్లి గుర్రంమేతకు పచ్చిగడ్డి గోనె సంచీకోసం ఎతకటం మొదలెట్టాడు ఎంకన్నకు కూసేపటికిగాని తెలిసిరాలా తను యింకా గుర్రం వుండదనే బెమలో పచ్చిగడ్డి ఎతుకుతున్నాడని

మరసనాడు మట్టిగిట్టే పట్టకుండా కొత్త కారును సూసుకుంటుండమని ఎంకన్నతో సెప్పారు నరసిమ్మారావుగోరు

"బొత్తిగా పలకటమే తగ్గించావేందయ్యోవ్?" అంది యీారమ్మ ఓ నిశిరేత్రి ఎంకన్నతో

"ఆఁ-?" అన్నాడు ఎంకన్న బలవంతాన నిదర్లేగిసినట్టు

"పలకరిస్తేనే వులిక్కి పడ్తుండావే!" అంది యీారమ్మ

"ఏంగే పలకరిచ్చేదీ?" అన్నాడు ఎంకన్న

"పలకరిచ్చేదేందీ! అయితే యింక నవ్వు పెళ్లాం బిడ్లతో పలకవ్వా?" అంది యీారమ్మ

"ఎవురే పలికందీ?" అన్నాడు ఎంకన్న పక్కకు తిరిగి పండుకొంటూ

"ఎవురా! నీకేదో గాలిబట్టింది" అంది యీారమ్మ ఎంకన్నను మళ్లీ పక్కకు లాగుతా

"ఏహా వుండూ నిశిరేత్రి నస మొదలుబెట్టావుగానీ -" అన్నాడు ఎంకన్న

"ఎవురేం మొదలుబెట్టలా నస యిసుక్కుంటుండావు కాని యిన్నాళ్లు లేంది యీాయాల నసబెట్టినట్టుందేట్టా?" అంది యీారమ్మ దులిపినట్టు

"యీారమ్మ కొత్తె గట్టిగా మాట్టాడ్తుండట్టు గెహించాడు ఎంకన్న

"యిదిగో నిన్నెవరేం కాదంటంలేదు గానీ కొత్తెమడిసి ఎట్టుండాడో కనిబెట్టి మాటాడ్తుండు నువ్వు" అన్నాడు ఎంకన్న

"యీాడ నిన్ను గాకపోతే యింకెవుర్నేం కనిబెట్టుకు నుండంలా తెల్సిందా ఎందుకో ఎటనో అయిపోతుండావు పలకరిస్తే ఎటుగానో సూత్తావుంటావు యిపకాడ ఆడగూతురు మనస్సు ఎట్టయితుండదో నీకు తెలవటంలా" అంది యీారమ్మ ఎంకన్న సేతిమీాన సెయి వేసి

"గుర్రం పోయినాట్టినుంచి మనసు ఎటనో వుంది లేయే" అన్నాడు ఎంకన్న

"బాగుంది, అందుకు ఎవుడేంజేత్తారూ• అయ్యగోరు తన గుర్రాన్ని తను అమ్ముకుంటే మనకెందుకు కష్టం మద్దెనా? కొత్తగా మోటారీ కొనుక్కున్నాక గుర్రం కరుజా ఆరికి ఎక్కువ కాదట్టా? ఈ కరువు దినాల్లో నలుగురు తినే తిండి మేసుద్ది గుర్రం" అంది యీారమ్మ

"ఎన్నాళ్లనుంచో ఆ గుర్రంతో బతికినోణ్ణి గనక నా కష్టం నీకు తెలవదు లేయే ఆ గుర్రాన్ని తోల్తూంటే ఎంకన్న ఎవురో పదిమందికి తెల్సాడు గాని యియాల ఎంకన్న ఎవుడంట? యీా ఎంకన్న యియాల - ఆ మస్తానయ్యా కదలకండా సెక్రంకాడ బీడీ దమ్ము పీకుతుంటే - కారు దుమ్మనంటే దులిపేదీ సెక్రం తిప్పినంత మాత్రాన మస్తానయ్య మనగాడయినాడా? నాకు కారు దుమ్ము దులపటం సేతకాదంట!" అన్నాడు ఎంకన్న

"ఎవురా మాటందీ?" అంది యీారమ్మ

"ఎవురో అంటే అంత కస్టంగుండేగు ఆ మస్తానయ్యా యీా ఎంకన్నను ఆ మాటంటం? మరి రోజులు అట్టొచ్చినై" అన్నాడు ఎంకన్న

"యీాడిజిమ్మడా" అంది యీారమ్మ

"కూకుంటే సెక్రంకాడ కూకుంటం, లేకపోతే బీడీదమ్ము పీకుతా కాళ్లు బార్జాపి పండుకోటంతప్ప యీా పేయిదింగా మనగాడంటా?" అన్నాడు ఎంకన్న

అట్టనమోకయ్యోవ్ యిగురాల కొగు గొప్ప నీకూ నాకూ తెలవకపోతే యిరగబడి సూత్తుండ వూరిజనంగురించి ఏమనుకోవాలా? యింత తిండికి ఏరాకరవు తేవం, ఆరుయింత పెట్టినన్నాళ్ళు అదే మనకు పదేలు" అంది యీారమ్మ

"కారుదుమ్ముదులపటం, మస్తానయ్యకు బీడీలు కొనుక్కురాటం - అదీ ఒకపనేనంటే? ఎంకన్న దద్దమ్మని లేసనరంటే నన్నా?" అన్నాడు ఎంకన్న

ఎంకన్న యీాపుమీాన సల్లగా రుద్దుతా "తోటపని సేసుకుంటే మనని ఎవురేం అనరు" అంది యీారమ్మ


## నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది మేహము, నిర్బలత, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు|| డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి వి & కంపెని ఆయుర్వేదసమాజం*

దేపి- పెరి నెల్లూరు జిల్లా

నరసిమ్మారావుగోరి మామిడి తోటలో పెద్దబావికి మోటారింజను తగిలిత్తారని వూరంతా మోగిపోయింది

మామిడితోట పెద్ద కాపికాడ అగుపించాడు గోపాయికి సెంద్రం సిటారు కొమ్మన కనపడకుండా దాంకుని మిగిలిపోయిన మామిడిపండు కోసిస్తే సెంద్రం గోపాయిని యీమద్దె కొరు బూర తోకనిచ్చాడు

"ఏం అబ్బాయిగోరూ ?" అని పలకరిచ్చాడు గోపాయి సెంద్రాన్ని

"మా భావికి మోటారు పెడ్తున్నార్రా గోపాయ్" అన్నాడు సెంద్రం నవ్వుతా

"బాయికి మోటారు తగిలిత్తారా? అదేందండి ఆబ్బాయిగోరూ?" అన్నాడు గోపాయి

"మోటారంటే మనుషులెక్కే మోటారు కాదురా, నీళ్లు తోడే మోటారు యింక మా మేడమీదకు నీళ్లొస్తాయి సంపులు పెట్టంగానే" అన్నాడు సెంద్రం

"మోటారు నీలు తోడుద్దా!" అన్నాడు గోపాయి నోరుదెరిసి

"నీ మొహం నీకేం తెలియదు గొట్టాలు భావిలోకి దింపి మోటారుయింజను ఒక్క నిమిషం ఆడిస్తే ఏనుగు తొండమంత ధార పడి కానేపట్లో యీ తోటంతా తడిసిపోతుంది" అన్నాడు సెంద్రం

"అట! మరి మా అయ్య అమ్మోళ్లు ఎన్ని నీలయినా ఏతాం ఎత్తుతారుగా?" అన్నాడు గోపాయి

"యింక ఏతాం ఎత్తక్కర్లేదు మనిషి తోడకుండానే ఎన్నయినా నీళ్లొస్తాయి మాకు" అన్నాడు సెంద్రం

ఓ మంచిరోజున మామిడితోట పెద్ద బావిలో మోటారింజను దడదడ్లాడింది

తెల్లారి లెగిసింది మొదులు పొద్దు గూకేదాకా రెక్క విరుసుకుంటూ ఏతాం ఎత్తే కష్టం యిప్పుడు ఎంకన్న కుటుంబానికి తప్పింది అసలు నరసింమ్మారావుగోరింటికి ఎంకన్న కుటుంబం సేసే కష్టం యిప్పుడు దాదాపు ఏమీ లేదనే సెప్పుకోవాలి ఒకిదంగా ఆరింటో స్విల్లర బొల్లర పనికి ఎంకన్న కుటుంబం వున్న పాళంగా సానా పెద్దది

"ఏం పని చేస్తున్నారు వెంకన్నా?" అని నరసిమ్మారావుగోరు ఎంకన్న కుటుంబాన్ని గురించి మంచీ సెడు కనుక్కుంటున్నాడు రోజూ

"ఏం తస్తున్నాయి దొరా బొత్తిగా సేతులు పడిపోయినట్టున్నయి" అనేవోడు ఎంకన్న.

"నడుంవొంచి పనిచేసేవారికి చేతినిండా రోజూ పని లేక బోతే శిక్ష వేసినట్టుగా వుంటుంది బయట ఎక్కడయినా వస్తుంటే మీరు చేసుకుంటూవుంటం మంచిది వెంకన్నా" అన్నాడు నరసిమ్మారావుగోరు ఓరోజున కష్టంగా

"యిన్నేళ్లు తమను కనిబెట్టుకు బతికిన యీ జీవాలకి యీ వూళ్ళో యింకోసోట మొగం ఎట్ట సెల్లుద్ది దొరా" అన్నాడు ఎంకన్న తలొంచుకుని

యీ కరువు రోజుల్లో తన కుటుంబం నరసిమ్మారావుగోరింటికి గుదిబండయిందని గ్రహించాడు ఎంకన్న

"అమ్మగారు తెగ యిసుక్కుంటున్నది-ఎట్టనయ్యా?" అన్నది యీరమ్మ ఎంకన్నతో ఓరేత్రి

"మనం ఎటయినా ఎల్లిపోవాల్సిందే" అన్నాడు ఎంకన్న

"ఎటు పోదాం-?", అంది యీరమ్మ కొళ్లినూపులు సూత్తూ

"పువ్వు ముంగల మాటలుగట్టు సూద్దాం" అన్నాడు ఎంకన్న గట్టిగా

ఓ కలిసొచ్చె మంచిరోజున తొలి కోడి కుయకతలికే పిల్లల్ని నిదర్లేపి మూట లెత్తుకుండారు ఎంకన్న కుటుంబం గుడిసె లోంచి బయటికొచ్చినాక సుట్టూతా సీకట్లో ఓపాలి సూసి "తలుపు గొళ్ళెం బెట్టు" అన్నాడు ఎంకన్న బార్లగా తెరిసి కాళీగావుండ గుడిసెను సూసి

"అయ్యాల యాడకే మనం పొయ్యేది-?" అన్నాడు గోపాయి యింకా నిదర మైకం వొదలక

"అరవమాకండి - ముందు ఇక్కణ్ణుంచి పదండి దబ్బున -" అన్నాడు ఎంకన్న ముందు బయల్దేరుతా యింకా సేపిట్లో సీకట్లో కలిసిపోయారు ఎంకన్న కుటుంబం ★

## ఎవరు దొంగ?

(8-వ పేజీ తరువాయి)

దాదాపు వెయ్యిరూపాయి నాణాలు దొరికినయి నగలవిలువే షుమారు మూడు వేల రూపాయలదాకా ఉంటుంది

సబ్ ఇన్‌స్పెక్టరు, పోలీసులు ఆకుండిలను జాగ్రత్తగా స్టేషనుకు చేర్చారు కాని క్యాష్ రిజిష్టరులోగాని, ప్రాపర్టీ రిజిస్టరులోగాని, ఈ ఆస్తిని పోలీసులు నమోదు చేయలేదు ఆ డబ్బంతా మూడు భాగాలుచేసి ఒక భాగం ఇన్‌స్పెక్టరు తీసుకొన్నాడు మిగతా రెండుభాగాలు పదిమంది పోలీసులు పంచుకొన్నారు.

మాల్గవరోజున సబ్ ఇన్‌స్పెక్టరు విస్సన్నను బస్సులో 8 మైళ్ల దూరంలో వున్న సబ్ మేజిస్ట్రేటు దగ్గర హాజరు పెట్టి తన ఊరిలో దొంగతనానికి కన్నం వేసిన నేరం కింద పోలీసు కేసు రిజిష్టరు చేయించాడు విస్సన్నను సబ్ జైలుకు పంపారు

తరువాత సబ్ ఇన్‌స్పెక్టరు ఛార్జిషీటు మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేశాడు పక్షంరోజుల తరువాత విస్సన్నను కోర్టులో హాజరు పెట్టారు మేజిస్ట్రేటుఎదుట కిరణ్, మరికొంతమంది గ్రామస్థులు కోర్టుకు హాజరై వారు కోర్టులో కిరణ్ 'విస్సన్న తనయింట్లో దొంగతనానికి కన్నం వేస్తూంటే పట్టుకొన్నట్టు చెప్పారు ఇద్దరు ముగ్గురు గ్రామస్థులు దానికి సాక్ష్యమిచ్చారు మేజిస్ట్రేటు విస్సన్నను 'నీమీద నేరం ఋజువయింది నీవు చెప్పుకోనేది ఏమన్నా ఉందా' అని అడిగాడు

విస్సన్న "ధర్మప్రభువులు మీరు నా మాట చిత్తగించాలి నేను దొంగతనం చేయటానికి కన్నం వేసిన మాట నిజమే కాని పోలీసులు నన్ను చితకబాదారు చూడండి బాబూ నావంటి మీద దెబ్బలు గనపడక పోయినా నావంట్లో ఎముకలన్ని ఇరిగినట్లు మహాబాధపెట్టున్నాయి దానికి మీరు ధర్మప్రభువులు న్యాయం దయ చేయించాలి" వెంటనే సబ్ ఇన్‌స్పెక్టరు మేజిస్ట్రేటుతో "అదంతా వట్టి అబద్ధం కల్పన మేము వాణ్ణి అసలు ముట్టుకోలేదు, సార్" అని చెప్పాడు. మేజిస్ట్రేటు అవునన్నట్లుగా తల ఊపాడు

విస్సన్న! "బాబూ నాది ఇంకో విన్నపం గూడా ఉందండి ఈ పోలీసువాళ్లు మా గుడిసెలో ఎన్నాళ్లనుంచో దాచుకొన్న నాలుగయిదు వేల రూపాయలు కాజేశారు" అని మొత్తుకొన్నాడు

కాని దొంగమాటలు ఎవరు లక్ష్యపెడతారు? దొంగ ఇంకొకరిమీద దొంగతనం వేస్తే, ఎవరు నమ్మతారు? కోర్టులో విస్సన్న మాటలు గాలిలో కలిసిపోయాయి మేజిస్ట్రేటు విస్సన్నకు ఆరునెలలు ఖైదు వేశాడు బోనులోనుంచి పోలీసులు విస్సన్నను జైలులోకి తీసుకొనివెళ్లారు పోలీసులమీద పబ్లికు కోర్టులో దొంగతనం ఆరోపించినందుకు అతనిని ఎముకలలో సున్నం లేకుండా పోలీసులు మెత్తగా తన్నారు

పోలీసులు మెత్తగా ఎముకలు విరగ కొట్టగలరని విస్సన్నకు ఆరోజునే తెలిసింది ★